తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శనివారం, ఫిబ్రవరి 21, 2026 | సంపుటి-2 సంచిక-63 పేజీలు-8



## వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

విద్యార్థులు హాజరు ఉండాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



## కెజిబివి విద్యార్థులకు అస్వస్థత

7






# నోట్ల కట్టల ముందు మోకరిల్లిన ఓటు!

వివరాలు 2లో

- డబ్బు ప్రవాహంలో ప్రజాస్వామ్యం విలవిల
- రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో 'నోటు' రాజ్యమే
- రూ.15 కోట్ల భారీ పంపిణీ..? ఏరులై పారిన మద్యం
- ఏళ్ళ తరబడి ప్రజాసేవలో ఉన్న అభ్యర్థులకు షాక్

**రామాయంపేట, ఫిబ్రవరి 20 (సిరి న్యూస్):** రామాయంపేట మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పట్టిన గ్రహణాన్ని తలపిస్తున్నాయి. ఎక్కడ లేని విధంగా ఇక్కడ జరిగిన 'నోటు' పంపకాలు ఎన్నికల ఫలితాలపై పెను ప్రభావాన్ని చూపాయి. ప్రజా సేవ, వార్డు అభివృద్ధి అనే పదాలు అటకెక్కి.. కేవలం 'ఎవరు ఎంత ఇస్తారు?' ఎవరు ఎక్కువ మద్యం పంపిణీ చేశారు..? అనే లెక్కల చుట్టూనే ఎన్నికలు తిరగడం సిగ్గుచేటు.రామాయంపేట మున్సిపల్ ఎన్నికలు గతంలో ఎన్నడూ లేని విధంగా ధన ప్రవాహానికి వేదికయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఈ ఎన్నికల్లో, ప్రజాస్వామ్య విలువల కంటే కరెన్సీ కట్టలకే ప్రాధాన్యత దక్కడం ఆందోళన కలిగిస్తోంది. సామాన్యులు, సేవా దృక్పథం కలిగిన అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలవడమే గగనమైపోయే పరిస్థితి ఈ ఎన్నికలతో స్పష్టమైంది.

## పేలిన గ్యాస్ సిలిండర్ తప్పిన ప్రమాదం

**తూప్రాన్ ఫిబ్రవరి 20 సిరి న్యూస్** తూప్రాన్ మండలం ఘనపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం గప్ చుప్ లు తయారు చేస్తున్న క్రమంలో వంట గ్యాస్ సిలిండర్ లీకై పేలుడు సంభవించడంతో ఒక్కసారిగా ఉలికిపడ్డ కుటుంబీకులు

వివరాలు 4లో



## బాధిత రైతులకు నష్టపరిహారం పెంచాలి !

- రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం..
- అక్కన్నపేటలో రూ.30 లక్షలు... రామాయంపేటలో రూ.10 లక్షలా ?
- కలెక్టర్, ఆర్డీఓతో ఫోన్లో మాట్లాడిన మైనంపల్లి

### సిరి పత్రిక కథనం ఎఫెక్ట్

3




**రామాయంపేట, ఫిబ్రవరి 20 (సిరి న్యూస్):** అహర్నిశలు కష్టపడి పని చేస్తున్న అన్నదాత పరిస్థితి రోజురోజుకు అధ్వాన్నముగా తయారవుతుంది... రహదారుల విస్తరణలో భాగంగా అన్నదాతల భూములను ప్రభుత్వాలు బలవంతంగా గుంజుకుంటూ నామమాత్రంగా రేట్లు కట్టిస్తున్నాయి.. ఇందులో భాగంగానే అభివృద్ధి ముసుగులో అన్నదాతల నోట్లో మట్టి కొట్టే కార్యక్రమం రామాయంపేటలో యధేచ్ఛగా సాగుతోంది.




# నోట్ల కట్టల ముందు మోకరిల్లిన ఓటు !

- డబ్బు ప్రవాహంలో ప్రజాస్వామ్యం విలవిల
- రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో 'నోటు' రాజ్యమే
- రూ.15 కోట్ల భారీ పంపిణీ..? ఏరులై పారిన మద్యం
- ఏళ్ళ తరబడి ప్రజాసేవలో ఉన్న అభ్యర్థులకు షాక్

**రామాయంపేట, ఫిబ్రవరి 20 (సిరి న్యూస్):** రామాయంపేట మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పట్టిన గ్రహణాన్ని తలపిస్తున్నాయి. ఎక్కడ లేని విధంగా ఇక్కడ జరిగిన 'నోటు' పంపకాలు ఎన్నికల ఫలితాలపై పెను ప్రభావాన్ని చూపాయి. ప్రజా సేవ, వార్డు అభివృద్ధి అనే పదాలు అటకెక్కి.. కేవలం 'ఎవరు ఎంత ఇస్తారు?' ఎవరు ఎక్కువ మద్యం పంపిణీ చేశారు..? అనే లెక్కల చుట్టూనే ఎన్నికలు తిరగడం సిగ్గుచేటు.రామాయంపేట మున్సిపల్ ఎన్నికలు గతంలో ఎన్నడూ లేని విధంగా ధన ప్రవాహానికి వేదికయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఈ ఎన్నికల్లో, ప్రజాస్వామ్య విలువల కంటే కరెన్సీ కట్టలకే ప్రాధాన్యత దక్కడం ఆందోళన కలిగిస్తోంది. సామాన్యులు, సేవా దృక్పథం కలిగిన అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలవడమే గగనమైపోయే పరిస్థితి ఈ ఎన్నికలతో స్పష్టమైంది.




## రూ.15 కోట్ల భారీ పంపిణీ..?

పట్టణంలోని అన్ని వార్డులు, అన్ని ప్రధాన పార్టీలు కలిపి ఈ ఎన్నికల్లో సుమారు రూ.15 కోట్ల వరకు నగదు పంపిణీ చేసినట్లు స్థానికంగా జోరుగా చర్చ జరుగుతోంది. ఒక్కో ఓటుకు అభ్యర్థుల ఆర్థిక స్తోమతను బట్టి రూ. 2 వేల నుండి గరిష్ఠంగా రూ. 8 వేల వరకు ఎర వేశారు. గత ఎన్నికల్లో ఒకే ఒక్క వార్డుకు పరిమితమైన ఈ ధన ప్రభావం, ఈసారి మున్సిపాలిటీ అంతటా విస్తరించడం గమనార్హం. ప్రధాన పార్టీలు పోటీ పడి మరీ నోట్ల కట్టలు విదల్చడంతో సామాన్య అభ్యర్థులు బెంబేలెత్తిపోయారు. అన్ని వార్డులో మద్యం ఏరులై పారింది. రామాయంపేటలో నోట్ల కట్టల ముందు ఓటు మోకరిల్లిందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఏళ్ళ తరబడి ప్రజా సేవలో ఉన్న అభ్యర్థులకు షాక్.

వార్డుల్లోని అభ్యర్థుల ఆర్థిక స్తోమతను బట్టి ఓటు ధర నిర్ణయించబడింది. కనీసం రూ. 2 వేల నుండి గరిష్ఠంగా రూ. 8 వేల వరకు అభ్యర్థులు ఓటర్లకు ఎర వేశారు. గత ఎన్నికల్లో కేవలం ఒక వార్డుకే పరిమితమైన ఈ ధన ప్రభావం, ఈసారి మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు విస్తరించడం గమనార్హం. ప్రత్యర్థులు కుమ్మరిస్తున్న లక్షలాది రూపాయలను తట్టుకోలేక, ఏళ్ల తరబడి ప్రజల్లో ఉండి సేవ చేసిన అభ్యర్థులకు షాక్ తగిలింది. గత్యంతరం లేని పరిస్థితిల్లో వాళ్ళు సైతం ఆస్తులు అమ్ముకొని, అప్పులు తెచ్చి మరీ నోట్లు పంచాల్సిన దుస్థితి ఏర్పడింది.

## సామాన్యులకు అందని ద్రాక్షగా ఎన్నికలు..

వార్డు సమస్యల మీద పోరాడేవారు, ప్రజలకు ఆపదలో అండగా ఉండేవారు, అందరికీ అందుబాటులో ఉండి సేవలు చేసేవారు.. ఈ సారి ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయింది. డబ్బు ఖర్చు పెట్టే వారినే ఓటర్లు పరిగణనలోకి తీసుకోవడం సామాజిక బాధ్యత కలిగిన అభ్యర్థులను నిరాశకు గురి చేస్తోంది. ఎన్నికల సమయంలో అధికారులు, పోలీసులు కేవలం నామమాత్రపు తనిఖీలతో సరిపెట్టడం, విచ్చలవిడి మద్యం, ధన ప్రవాహాన్ని అడ్డుకోవడంలో విఫలం కావడంతో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఓటర్లకు అవగాహన కల్పిస్తేనే మార్పు..

ఎన్నికల సమయంలో హడావుడి చేయడం కంటే, సాధారణ రోజుల్లోనే ప్రజలకు ప్రజాస్వామ్యంపై, ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ఎన్నికల కమిషన్ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తేనే, భవిష్యత్తులోనైనా నిజాయితీ కలిగిన నాయకులు ఎన్నికయ్యే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం సంపన్నుల క్రీడగా మారిపోయే ప్రమాదం పొంచి ఉంది.



# సిరి పత్రిక కథనం ఎఫెక్ట్



- బాధిత రైతులకు నష్టపరిహారం పెంచాలి !
- రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం..
- అక్కన్నపేటలో రూ.30 లక్షలు... రామాయంపేటలో రూ.10 లక్షలా ?
- కలెక్టర్, ఆర్డీఓతో ఫోన్లో మాట్లాడిన మైనంపల్లి

**రామాయంపేట, ఫిబ్రవరి 20 (సిరి న్యూస్) :** అహర్నిశలు కష్టపడి పని చేస్తున్న అన్నదాత పరిస్థితి రోజురోజుకు అధ్వాన్నముగా తయారవుతుంది... రహదారుల విస్తరణలో భాగంగా అన్నదాతల భూములను ప్రభుత్వాలు బలవంతంగా గుంజుకుంటూ నామమాత్రంగా రేట్లు కట్టిస్తున్నాయి.. ఇందులో భాగంగానే అభివృద్ధి ముసుగులో అన్నదాతల నోట్లో మట్టి కొట్టే కార్యక్రమం రామాయంపేటలో యధేచ్ఛగా సాగుతోంది. 765 డిజి జాతీయ రహదారి (ఎన్ హెచ్ 765డిజి) విస్తరణ పేరుతో సాగుతున్న భూసేకరణ ప్రక్రియ, ఒక పక్కా పథకం ప్రకారం రైతుల గొంతు కోసేలా ఉందనే ఆరోపణలు వినపడుతున్నాయి. దేశవ్యాప్తంగా భూ బాధితులకు అండగా ఉండాల్సిన '2013 భూసేకరణ చట్టం' ఇక్కడ అమలు కావడం లేదు.. స్పందించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.. శుక్రవారం నాడు బాధిత రైతుల బాధలను సిరి పత్రిక ప్రత్యేక కథనం ద్వారా ప్రచురించింది. ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలుసుకొని సిరి కథనాన్ని జిల్లా కలెక్టర్ కు ఫార్వర్డ్ చేశారు.. కాగా రామాయంపేట బైపాస్ బాధిత రైతులందరూ శుక్రవారం నాడు రామాయంపేటకు వచ్చిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. తమ వ్యవసాయ భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటుందనీ ఆరోపించారు. 2018 లో ఇచ్చిన హామీ విధంగా తమ భూములకు రేట్లు కట్టించాలని వారు కోరారు.. నిన్న గాక మున్న అక్కన్నపేట గ్రామ బాధిత రైతులకు ఎకరం వ్యవసాయానికి 26 నుంచి 30 లక్షలు ఇచ్చారని ,అదే రామాయంపేటలో బాధిత అన్నదాతలకు ఎకరా వ్యవసాయ భూమికి పది లక్షల ఇస్తున్నారని, ఇదెక్కడి న్యాయమంటూ ఎమ్మెల్యేతో వారు మొరపెట్టుకున్నారు. అక్కన్నపేట రేటు కంటే ఎక్కువ ఇవ్వాల్సింది పోయి తక్కువ ఇవ్వడం ఏంటని వారు ప్రశ్నించారు. రైతుల బాధలు అర్థం చేసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వెంటనే మెదక్ ఆర్డీఓ రమాదేవి, కలెక్టర్ రాహుల్ రాజ్ కు ఫోన్ చేసి రామాయంపేట బైపాస్ బాధిత రైతులకు నష్టపరిహారం పెంచాలని సూచించారు. ఇక్కడ చాలామంది బడుగు బలహీన వర్గాల భూములు పోతున్నాయని తెలిపారు. ఈ విషయంలో తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, కలెక్టర్గా మీరు బాధిత అన్నదాతలకు న్యాయం చేయాలని కోరారు.

## రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గా లావణ్య నాగరాజు గుప్తా బాధ్యతల స్వీకరణ



**రామాయంపేట, ఫిబ్రవరి 20 (సిరి న్యూస్)** రామాయంపేట మున్సిపల్ చైర్మన్గా గజవాడ లావణ్య నాగరాజు గుప్తా శుక్రవారం నాడు బాధ్యతలు తీసుకున్నారు. చైర్మన్ తో పాటుగా మున్సిపల్ నూతన పాలకవర్గం సభ్యులు పదవి బాధ్యతలు చేపట్టారు.ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా పదవి బాధ్యతలు స్వీకరించారు. మొట్టమొదటిసారిగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన పాలకవర్గం సభ్యులకు అధికారులు ఘనస్వాగతం పలికారు. డోలు సన్నాయి వాయిద్యాల మధ్య స్వాగతం పలికిన అనంతరం వేద పండితులచే కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తొలి సంతకం చేసి చైర్పర్సన్ గా గజవాడ లావణ్య నాగరాజు తన బాధ్యతల స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో రామాయంపేట మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని 12 వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, రెండవ వార్డ్ కౌన్సిలర్ ప్రవీణ్, మూడవ వార్డు కౌన్సిలర్ రవి నాయక్, నాలుగవ వార్డ్ కౌన్సిలర్ బైరం స్వప్న, ఐదవ వార్డ్ కౌన్సిలర్ చౌదరి చరిత, ఆరవ వార్డ్ కౌన్సిలర్ పుట్టి సందీప్, ఏడవ వార్డ్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా, 8వ వార్డు కౌన్సిలర్ జంగంపల్లి శివశంకర్, 9వ వార్డు కౌన్సిలర్ దేవుని రంజిత్, పదవ వార్డు కౌన్సిలర్ మద్దెల మాధవి రమేష్, 11వ వార్డు కౌన్సిలర్ డాకి శ్యామల స్వామి ,మున్సిపల్ మేనేజర్ రఘువరన్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## రామాయంపేటలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి పర్యటన

- సమస్యలన్నీ తీరుస్తా..
- పట్టణాన్ని సుందరి కరణ చేస్తా
- మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు





రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పర్యటించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ నూతన చైర్మన్ గజవాడ నాగరాజు గుప్తా తో పాటు పాలకవర్గం, అధికార బృందంతో కలిసి 11,12,5 వార్డులో పర్యటించారు. ఇటీవల వరదల కారణంగా ఇళ్లల్లోకి నీరు చేరడంతో ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముంపు ప్రాంతాల సమస్య పరిష్కారం కోసం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఆరు నెలల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ముంపు ప్రాంతాల్లో డ్రైనేజ్ నిర్మాణం చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎండాకాలం పూర్తి అయ్యేలోపు పనులన్నీ చకచగా పూర్తి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు మున్సిపల్ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ ఆదర్శ ప్రాయుడు



- అదనపు కలెక్టర్ నగేష్
- బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహారాజ్
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ ఫిబ్రవరి 20 ( సిరి న్యూస్)** సేవలాల్ మహారాజ్ 287 జయంతి సందర్భంగా శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో ప్రధాన కూడలి నుండి ఆలయం వరకు శోభా గిరిజన సోదరులతో కలిసి అడుగులు కలిపి,వారి గొప్ప సంస్కృతి, సంప్రదాయాలకు గౌరవం తెలుపుతూ శోభా యాత్రలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. దేశ ప్రజలకు సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడన్నారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడి వారి ఔన్నత్యానికి పునాదులు వేశారని సేవాలాల్ మహారాజులు కొనియాడారు. శాసనసభ్యులు సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజని, ఆయన చూపించిన ఆధ్యాత్మిక మార్గంలో నడవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ బంజారా ప్రజలకు సేవాలాల్ చేసిన సేవలు చిరస్మరనీయామని గిరిజనులకు అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. సేవాలాల్ చూపించిన మార్గంలోనే అందరూ నడవాలని ఉద్ఘాటించారు. నర్సాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్, కౌన్సిలర్లు, ఎమ్మార్వో ,నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేష్, గిరిజన సంఘ నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, సర్పంచులు సురేష్ నాయక్, ఉదయ్ కుమార్ మాజీ ఎంపీటీసీ అశోక్, అధికారులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# రామాయంపేట రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

- రైతులకు పరిహారం ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే..
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు



**రామాయంపేట, ఫిబ్రవరి 20 (సిరి న్యూస్)** మెదక్ నుండి ఎల్కతుర్తి వరకు రామాయంపేట మీదుగా నిర్మిస్తున్న జాతీయ రహదారి 765డి పనుల్లో భూములు కోల్పోతున్న రైతులకు తక్షణమే మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రామాయంపేటలో ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారి నిర్మాణానికి భారీగా నిధులను మంజూరు చేసిందని, పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే, రామాయంపేట పట్టణం వెలుపల బైపాస్ రోడ్డు నిర్మాణానికి సర్వేలు పూర్తయినా, భూసేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరిగ్గా లేదని విమర్శించారు. రోడ్డు నిర్మాణానికి కేంద్రం నిధులిస్తే, భూసేకరణ చేసి రైతులకు పరిహారం చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్ల బైపాస్ పనులు నిలిచిపోయాయని మండిపడ్డారు. 2013 భూసేకరణ చట్టం, సెక్షన్ 26 ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు ప్రస్తుత మార్కెట్ రేటుకు అనుగుణంగా 100 శాతం అదనంగా కలిపి, నష్టపరిహారం చెల్లించిన తర్వాతే భూములు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసినా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని రైతులను బెదిరించి భూములు లాక్కోవాలని చూడటం దుర్మార్గమన్నారు.స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఈ విషయంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని రాగి రాములు ధ్వజమెత్తారు. "ఇది నేషనల్ హైవే, మాకు సంబంధం లేదు" అంటూ ఎమ్మెల్యే తప్పించుకుంటున్నారని, కలెక్టర్ సంబంధిత మంత్రులతో మాట్లాడి రైతులకు న్యాయం చేయడంలో ఆయన ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. ఏడాది కాలంగా సమస్య నలుగుతున్నా ఎమ్మెల్యే స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. పేద రైతులు తమ సాగు భూములను అభివృద్ధి కోసం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా, వారికి రావలసిన న్యాయమైన పరిహారాన్ని ప్రభుత్వం ఎందుకు ఆపుతోందని ఆయన ప్రశ్నించారు. రైతులకు మార్కెట్ రేటు ప్రకారం డబ్బులు చెల్లించకపోతే రామాయంపేట ప్రజలతో కలిసి రోడ్డుపైకి వచ్చి పోరాటం చేస్తామని, అవసరమైతే ఎమ్మెల్యేను అడ్డుకుంటామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని రాగి రాములు స్పష్టం చేశారు.

# పేలిన గ్యాస్ సిలిండర్ తప్పిన ప్రమాదం



**తూప్రాన్ ఫిబ్రవరి 20 సిరి న్యూస్** తూప్రాన్ మండలం ఘనపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం గప్ చుప్ లు తయారు చేస్తున్న క్రమంలో వంట గ్యాస్ సిలిండర్ లీకై పేలుడు సంభవించడంతో ఒక్కసారిగా ఉలికిపడ్డ కుటుంబీకులు గ్రామస్తులు

ఘనాపూర్ గ్రామానికి చెందిన దొడ్ల సతీష్ భార్య భాగ్యలక్ష్మి వ్యాపార రీత్యా రోజువారి లాగా గప్చుప్ లు తయారీ చేస్తు వంటగ్యాసు వెలిగించి పనిలో నిమగ్నమై ఉండగా ఒకసారిగా సిలిండర్ పేలడంతో సతీష్ కు కొద్దిపాటి గాయాలు కాగా ఇంటిలోని సామాగ్రి ఇల్లు పిచ్చులు ఊడడంతో సుమారుగా 50వేల వరకు ఆస్తి నష్టం జరిగిందని కొద్ది క్షణాల ముందు జరుగుంటే ప్రాణనష్టం జరిగి ఉండేదని వారు బోరున ఏడుస్తూ సతీష్ భాగ్యలక్ష్మి విలపించారు సిలిండర్ పేలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యామని తెలిపారు

## చైర్మన్ వైస్ చైర్మన్ కు దేవస్థానం వారి ఘన సన్మానం



తూప్రాన్ ఫిబ్రవరి 20 సిరి న్యూస్

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో హనుమాన్ దేవస్థానం ప్రాంగణంలో వెలసినటువంటి శ్రీ శ్రీ శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో శుక్రవారం రోజు నా గుడి ప్రధాన పూజారి రవి పంతులు దేవస్థానం తరపున ఘనంగా సన్మానించారు నూతన మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి పదో వార్డు కౌన్సిలర్ లక్ష్మీ మల్లేష్ 11వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బొంది అరుణ వెంకట్ గౌడ్ బ్రాహ్మణపల్లి మాజీ ఉపసర్పంచ్ సులోచన లలిత పరమేశ్వరి దేవస్థానం తరపున ప్రధాన పూజారి రవి పంతులు గోత్రనామాలు పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వదించి అభినందించారు

# విజయవంతంగా ముగిసిన జాతీయ సదస్సు



పటాన్ చెరు, పిబ్రవరి 20, (సిరి న్యూస్): 'డిజైన్ ద్వారా నాణ్యత (క్యూబీడీ): ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పన (డీవోఈ)ను సమగ్రపరచడం' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాదులో నిర్వహించిన జాతీయ సదస్సు శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఔషధ ఆవిష్కరణ, సూత్రీకరణ అభివృద్ధి, విశ్లేషణాత్మక శాస్త్రాలు, నాణ్యత హామీ, నియంత్రణ శాస్త్రం వంటి ఔషధ పరిశోధన యొక్క బహుళ దశలలో ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), అధునాతన గణాంక సాధనాల వినియోగాలపై మార్గనిర్దేశనం చేశారు. విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణుల మధ్య అర్థవంతమైన చర్చలు, జ్ఞాన మార్పిడి కోసం ఈ వేదిక తోడ్పడింది. న్యూహీట్ ఫార్మా టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు కీలకోపన్యాసం చేశారు. దీని తరువాత సౌరభ్ గుప్తా, 'క్యూబీడీ: ఫార్మా అభివృద్ధిలో ప్రమాద అంచనా, ప్రయోగాల రూపకల్పన, ఫార్మా అభివృద్ధిలో జీవితచక్ర నిర్వహణ'పై ప్రసంగించారు. 'ఔషధ అభివృద్ధి కోసం క్యూబీడీలో డీవోఈ ఒక ప్రధాన సాధనం' అనే అంశంపై ఏజీఎస్ ఫార్మా కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు డాక్టర్ గౌతమ్ సమంత ఉపన్యసించారు. సదస్సు సారాంశాలతో రూపొందించిన పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఆ తరువాత ఆకర్షణీయమైన గోడ పత్రికల ప్రదర్శనను నిర్వహించారు. సదస్సు నిర్వాహకురాలు డాక్టర్ పూజా మిట్టల్ స్వాగత ప్రసంగం చేయగా, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ సదస్సు లక్ష్యాలను వివరించి, దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ శ్రీకాంత్ గటాడి పాటతో ఆరంభమైన సదస్సు, డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీ వందన సమర్పణతో ముగిసింది. కార్యక్రమాన్ని డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని సమన్వయం చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న వారందరికీ ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఆవిష్కరణ, నాణ్యతతో నడిచే ఔషధ పరిశోధన, పరిశ్రమ-విద్యా సహకారాన్ని ప్రోత్సహించడంలో గీతం నిబద్ధతను ఈ జాతీయ సదస్సు పునరుద్ఘాటించింది.



టేక్మాల్ ఫిబ్రవరి 20: సిరి న్యూస్ : మండల కేంద్రమైన టేక్మాల్ ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేసి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా. జిల్లా విద్యాధికారిగా బి లిఖిత, జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారిగా సుమ, మండల విద్యాధికారిగా మమిత, ఉపాధ్యాయులుగా అశ్విని, తోటి విద్యార్థులకు చక్కటి విద్యా బోధన అందించారు. పర్యవేక్షకుడిగా హాస్టల్ వార్డెన్ యాదయ్య, హాస్టల్ టీచర్స్, మారుతి నరేందర్ కృష్ణ ప్రసాద్ రెహనా సరిత ఫాతిమా సంగీత శారద సోనీ తదితరులు పాల్గొన్నారు.

# జీపీ అభివృద్ధి లక్ష్యంగా బోరుబావి తవ్వించిన ప్రముఖ సంఘ సేవకులు



**శివంపేట ఫిబ్రవరి 20 ( సిరి న్యూస్)** శివ్వంపేట మండల కేంద్రంలోని మల్లు పల్లి గిరిజన తాండ లో మంచినీటి సౌకర్యం ఇబ్బందిగా ఉందని గిరిజన తండా నాయకులు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే వారి కోరిక మేరకు సొంత నిధుల నుండి బోరు బావిని వేయించారు .ఈ కార్యక్రమంలో మల్లు పల్లి తాండ సర్పంచ్ కేతావత్ నరేష్, ఉప సర్పంచ్ విజయ్, ఉసిరిక పల్లి సర్పంచ్ సుజాత కృష్ణారెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వార్డ్ మెంబర్ సబిత, పద్మ, మాజీ సర్పంచ్ గ్యాదరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ దేవుని స్వామి,పిట్ల సత్యనారాయణ, రాజేష్, కేతావత్ హరిచంద్ కేతావత్ హటియ కేతవత్ తుకారం దేవుని మహేష్ రమేష్ సాయి గోపాల్ రవి రాజు అమృ,తదితరులు పాల్గొన్నారు.



మహిళాల ఆర్థికాభివృద్ధికీ గ్రామ మహిళా సమైక్య భవనాలు తోడ్పడతాయాని పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామంలో రెండు భవనాలకు ఏఈఈ శ్రీకాంత్ తో కలిసి భూమిపూజ చేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో ఈ రెండు భవనాలు నిర్మితమవుతాయి. ఈకార్యక్రమంలో గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు భవాని,వివోఏలు వెంకటలక్ష్మీ,జ్యోతి,రాణి తదితరులు పాల్గొన్నారు .పాపన్నపేట, (సిరి న్యూస్):

# బీడు భూములను సస్యశ్యామలం చేసిన రైతుబాంధవుడు కెసిఆర్

- మండుటెండల్లో సైతం గోదావరి జలాలతో సాగు విస్తరణ
- హల్దీవాగు జీవనదిగా మారడంతో లక్షల ఎకరాలకు సాగునీరు
- రైతుబంధు, రైతు బీమాతో రైతులకు ఆర్థిక భరోసా
- గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ బాద్యులు వంటేరు ప్రతాప్ రెడ్డి

**సిరి న్యూస్/ గజ్వేల్:** కాళేశ్వరం నీళ్లతో బీడు భూములను పచ్చని పాడిపంటలతో సస్యశ్యామం చేసిన రైతు బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ బాధ్యులు వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ లో మీడియాతో మాట్లాడుతూ మండుటెండల్లో సైతం గోదావరి జలాలను పొలాలకు అందించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్కి దక్కుతుందని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కొండపోచమ్మ సాగర్ ద్వారా విడుదలైన నీరు హల్దీ వాగు, సంగారెడ్డి, రామాయంపేట కాల్వలతో పాటు 50 కి పైగా గ్రామాలలో చెక్ డ్యాంలు, చెరువు కుంటలను నింపిందని అన్నారు. హల్దీవాగు జీవనదిగా మారి ఒకప్పుడు బీడు భూములుగా ఉన్న ప్రాంతాలు నేడు పచ్చని పంటపొలాలుగా మారాయని స్పష్టం చేశారు. హల్ది వాగు నుంచి నిజాం సాగర్ ప్రాజెక్టు వరకు నదికి ఇరువైపులా లక్షల ఎకరాల్లో వరిపంట సాగు జరుగుతోదని తెలిపారు. జగదేవపూర్, ఆలేరు, భువనగిరి నల్గొండ జిల్లాలకు ఎండాకాలంలో సైతం కొండపోచమ్మ సాగర్ నుంచి సాగునీరు అందించి రైతలను ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మల్లన్న సాగర్ కాల్వ ద్వారా కూడవెల్లి వాగులోకి నీరు చేరడంతో సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, మిరుదొడ్డి ప్రాంతాలతో పాటు మానరు. సిరిసిల్ల ప్రాంతాల్లో కూడా సాగు విస్తరించిందని తెలిపారు. గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గంలోని కూడవెల్లి వాగు 40 కి పైగా చెక్ డ్యామ్ ల ద్వారా సాగునీరు అందడంతో నేడు లక్షాలది ఎకరాల బీడు భూములు సాగులోకి వచ్చాయని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రభావంతో భూగర్భ జలాల మట్టం పెరిగి బావులు, బోర్లలో నీటి లభ్యత మెరుగుపడిందని, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు కూడా తగ్గాయని తెలిపారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రైతు



బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, నాణ్యమైన విత్తనాలు, సకాలంలో ఎరువుల సరఫరా వంటి పథకాలతో రైతులు ఆర్థికంగా ఎదిగారని చెప్పారు. వ్యవసాయానికి అనుబంధరంగాలు కూడా అభివృద్ధి చెందాయని తెలిపారు. ప్రస్తుతం అధికారంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సాగునీటి ప్రాజెక్టులు చేపట్టడంలో విఫలం చెందందని విమర్శిచారు. రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించి సాగునీటి వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హరీశ్ రావు సమక్షంలో మున్సిపల్ విజేతలకు ఘన సత్కారం

**రామచంద్రాపురం(సిరి న్యూస్ 20):** పటాన్‌చెరు నియోజకవర్గంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు రామచంద్రాపురంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరై విజేతలను అభినందించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఐదు మున్సిపాలిటీల్లో గెలుపొందిన చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. విజేతల విజయాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా సంబరంగా జరుపుకున్నాయి. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయాలు ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. పట్టణాల సమగ్ర అభివృద్ధి, తాగునీటి సరఫరా, రహదారులు, పారిశుధ్యం, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. ప్రజల ఆశయాల సాధనకే తమ రాజకీయ ప్రస్థానమని స్పష్టం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి నాయకుడు, కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్సీ శంభిపూర్ రాజు, ఎర్రోళ్ల శ్రీనివాస్, గోసుల శ్రీనివాస్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, పట్నం మాణిక్యం, గోవర్ధన్ రెడ్డి, తోంట అంజయ్య యాదవ్, శ్రీకాంత్ గౌడ్, సోమి రెడ్డి, పాల సాయిరాం, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, ప్రజల అభివృద్ధి లక్ష్యంగా సమిష్టిగా కృషి చేయాలని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు..



## గజ్వేల్ మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్ కు కుమ్మరి సంఘం సన్మానం

**సిరి న్యూస్ / గజ్వేల్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని ముత్యాలమ్మ నల్ల పోచమ్మ ఆలయంలో శుక్రవారం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్ పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగరావు, 16వ వార్డు కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి దంపతులకు కుమ్మరి సంఘం అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు అందుబాటులో ఉంటూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ను ఆదర్శవంతమైన మున్సిపల్ గా తీర్చిదిద్దాలని



కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ కమ్మరి సంఘం అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు ప్రజాసేవలో మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త



**శివంపేట్ ఫిబ్రవరి 20 ( సిరి న్యూస్)** శివ్వంపేట మండల కేంద్రంలోని మల్లు పల్లి తండాలో ఆర్థిక ఇబ్బందితో బాధపడుతూ నా కేతావత్ తుకారం కు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్లు పల్లి తాండ సర్పంచ్ కేతావత్ నరేష్, ఉప సర్పంచ్ విజయ్,ఉసిరిక పల్లి సర్పంచ్ సుజాత కృష్ణారెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వార్డ్ మెంబర్ సబిత, పద్మ, మాజీ సర్పంచ్ గ్యాదరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ దేవుని స్వామి,పిట్ల సత్యనారాయణ, రాజేష్, కేతావత్ హరిచంద్ కేతావత్ హటియ కేతవత్ తుకారం దేవుని మహేష్ రమేష్ సాయి గోపాల్ రవి రాజు అమృ,తదితరులు పాల్గొన్నారు.

# టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పటాన్ చెరు, పిబ్రవరి 20, (సిరి న్యూస్): పటాన్ చెరు నియోజకవర్గం లోని పాఠశాలల్లో ప్రీప్రైమరీ విభాగాల ప్రారంభంతో బోధనకు 2026-27 విద్యా సంవత్సరానికి గాను బోధకులు, ఆయాల కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి వై. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బోధకులు ఇంటర్, ఆయాలు పదో తరగతి ఉత్తీర్ణత పొందిన వారు అర్హులని తెలిపారు. వయసు 18 నుంచి 45 సంవత్సరాలలో ఉండాలని పేర్కొన్నారు. ఈనెల 20 నుంచి 23 వరకు స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. నియోజకవర్గం లో పటాన్ చెరు 6, రామచంద్రాపురం 3, జిన్నారం 3, గుమ్మడిదల 1, అమీన్పూర్ 2 ప్రీ ప్రైమరీ సెంటర్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పటాన్ చెరు లో క్యాసరం, ఇస్నాపూర్, రుద్రారం, చిట్కుల్ వడ్డెర కాలనీ, పటాన్ చెరు బాలికల, బాలుర ప్రాథమిక పాఠశాలలో ఈ పోస్ట్ లు ఉన్నట్లు ఎం ఈ ఓ నాగేశ్వర్ నాయక్ తెలిపారు. ఈ నెల 23 వ తేదీ వరకు దరఖాస్తులు ఎం ఆర్ సి లో ఇవ్వాలన్నారు.

# ఇంద్రేశంలో అంగరంగ వైభవంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ



**పటాన్ చెరు , పిబ్రవరి 20, (సిరి న్యూస్):** ఇంద్రేశం మున్సిపల్ పరిధి లోని రామేశ్వరం బండ చౌరస్తాలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించు కొని తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గురువారం రాత్రి పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భావితరాలకు మహనీయుల చరిత్రను తెలియజేయాలన్న సమన్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శివాజీ తన పరిపాలనలో లౌకిక వాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయం అని అన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు బండి శంకర్, శివారెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లోళ్ల హరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు, 6 వ వార్డు కౌన్సిలర్ అంతిరెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు, శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పిల్లలు విజ్ఞాన యాత్రకు పోతున్నారా




- విహారయాత్రలో విద్యార్థుల భద్రతే ప్రధానం
- జాగ్రత్తలు తప్పకుండా పాటించండి
- ఉపాధ్యాయులదే ఓన్ రిస్క్

**సిరి న్యూస్, గుమ్మడిదల** ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు విజ్ఞాన యాత్రలకు తీసుకపోవాలని వారి కోరిక మేరకు ఉపాధ్యాయులు సన్నాహాలు చేస్తున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల కోసం నిర్వహించే విజ్ఞాన విహారయాత్రలు విద్యా ప్రక్రియలో కీలక భాగంగా మారుతున్నాయి. పుస్తకాలకే పరిమితమైన జ్ఞానాన్ని ప్రత్యక్ష అనుభవంతో కలిపే ఈ యాత్రలు విద్యార్థులలో అవగాహన, పరిశీలనా శక్తి, సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తున్నాయి. అయితే ఇటీవలి పరిణామాల నేపథ్యంలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉన్నదని విద్యా వర్గాలు సూచిస్తున్నాయి. సరైన ప్రణాళిక, అనుమతులు, ముందస్తు జాగ్రత్తలతో నిర్వహించినప్పుడే విజ్ఞాన యాత్రలు ఫలప్రదంగా నిలుస్తాయని అధికారులు పేర్కొంటున్నారు.

**విజ్ఞాన యాత్ర వల్ల లాభాలు**

పుస్తకాలలో చదివిన విషయాలను విద్యార్థులు ప్రత్యక్షంగా చూడడం వల్ల అవి పిల్లల మనోఫలకాలపై శాశ్వతంగా ముద్ర వేస్తాయి. సమాజంలో ప్రజల జీవన విధానాలను తెలుసుకోవడానికి ఈ యాత్రలు ఉపయోగపడతాయి. చారిత్రక ప్రదేశాలు దర్శించడం వల్ల వాటికి భారతీయ సంస్కృతి వారసత్వం సంపద పట్ల అభిమానం గౌరవం పెరుగుతుంది. తరగతి గదులను విడిచి బయటకు వచ్చినప్పుడు సమాజం గురించి అధ్యయనం చేస్తారు దీనితో మానసిక వికాసం కలుగుతుంది.

**అనుమతి తప్పనిసరి**

ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల విద్యార్థులకు విహారయాత్రలకు తీసుకెళ్లేటప్పుడు ఉన్నత అధికారుల అనుమతి తప్పనిసరి కావాలి కానీ యాత్రకు వెళుతున్న విద్యార్థుల సంఖ్య వెళుతున్న ప్రదేశం యాత్రకు పట్టే రోజులు ప్రయాణం సాధనా వంటి అన్ని అంశాలతో ఉన్నత స్థాయి అధికారులకు లెటర్ అందజేయాలి. ఉన్నత అధికారుల నుంచి అనుమతి పత్రం అందిన తర్వాత మాత్రమే బయలుదేరాలి కానీ విద్యార్థులను విహారయాత్రలకు తీసుకుపోయిన సందర్భంలో జరిగిన సంఘటన వల్ల ఉన్నత స్థాయి అధికారులు మాత్రం అనుమతిని ఇవ్వడం లేదు. ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయుల వ్యక్తిగత పూచి పైన మాత్రమే విజ్ఞాన యాత్రలకు విద్యార్థులను తీసుకొనిపోతున్నారు. మెలుకువలు తప్పనిసరి విహారయాత్రకు వెళ్లే ముందు విద్యార్థుల తుది జాబితా ఒకరోజు ముందుగానే సిద్ధం చేసుకోవాలి. వాటి లిస్టును విద్యార్థుల వెంట వచ్చే ఉపాధ్యాయులందరికీ అందజేయాలి.పాఠశాలలో కూడా ఒక లిస్టు ను పెట్టాలి. బస్సు బయలుదేరడానికి ముందు కొందరు విద్యార్థులు వచ్చి చేరుతారు వారి విషయంలో జాగ్రత్తగా ఉండాలి వారికి తల్లిదండ్రుల అనుమతి ఉందో లేదో పరిశీలించాలి వారి పేర్లను కూడా జాబితాలో చేర్చాలి. విహారయాత్రలో అవసరమయ్యే సామాగ్రిని జాబితా సిద్ధం చేసుకోవాలి. జాబితా ప్రకారం అన్ని సమకూర్చుకోవాలి వీటిలో ముఖ్యమైనవి ప్రథమ చికిత్స పరికరాలు అత్యవసరంగా ఉపయోగపడే కొన్ని రకాల మాత్రలు కూడా వెంట ఉంచుకోవాలి. యాత్రలో విద్యార్థులు ఉంటే సానిటరీ పాడ్స్ కూడా ఉపాధ్యాయురాలు వద్ద భద్రపరచాలి. సిద్ధంగా ఉన్న జాబితా ప్రకారం విద్యార్థులను బస్సులో ఎక్కించాలి ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూసి వారికి బాధ్యతలను అప్పగించాలి వీరుతోపాటు యాత్రలో బాలికలు ఉంటే అదే నిష్పత్తిలో ఉపాధ్యాయురాలు ఉండాలి. మధ్యలో విద్యార్థులు బస్సు దిగాల్సి వచ్చినప్పుడు ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి విద్యార్థులను ఓ పద్ధతి క్రమంలో లైన్లో నడిపించాలి రద్దీగా ఉండే రోడ్లలో నడవాల్సి వచ్చిన సందర్భంలో రోడ్డు దాటాల్సిన సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. తిరిగి బస్సులో ఎక్కేటప్పుడు జాబితా ప్రకారం ఉన్నారా లేదా అని చూసుకోవాలి విజ్ఞాన యాత్రలో కనిపించిన విషయాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలి లేదా ఆ ప్రాంతంలో ఉండే గైడ్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించాలి ఈ విషయాలను విద్యార్థులు తమ వద్ద ఉన్న పుస్తకాల్లో రాసుకునేలా ప్రోత్సహించాలి.

# గుమ్మడిదల ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**గుమ్మడిదల, ఫిబ్రవరి 20 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షుడు వినోద్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో లభించిన ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వహించి గుమ్మడిదల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి వర్గం ప్రజలకు సమాన న్యాయం జరిగేలా పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గుమ్మడిదలలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఏకలవ్య సంఘం అందించిన సన్మానం తమపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు శ్రీనివాస్, అరవింద్, మహేష్, బాలకృష్ణ, రాజు, రమేష్ తదితరులు, మహిళలు పాల్గొన్నారు.

# రామచంద్రారెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి సహకరించండి



**రామ చంద్రాపురం( సిరి న్యూస్ 20) :**రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రా రెడ్డి నగర్ కాలనీ సమగ్ర అభివృద్ధి కోసం కాలనీ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిను మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. అధ్యక్షుడు మల్లారెడ్డి నాయకత్వంలో నూతనంగా ఏర్పాటైన కమిటీ సభ్యులు కాలనీ లోని మౌలిక వసతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నూతన కమిటీ సభ్యులు ఐకమత్యంతో పనిచేసి ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి తాను పూర్తి సహకారం అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం కాలనీ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, విట్టల్ రెడ్డి, వీరారెడ్డి, మల్లారెడ్డి, సంతోష్ రెడ్డి, గోపాలకృష్ణ, శ్యామ్, భాస్కర్ రెడ్డి, సంజీవరెడ్డి, యాదయ్య, రామకృష్ణారెడ్డి, అంజిరెడ్డి, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌నగర్‌లో సీనియర్ సిటిజన్ కార్యాలయ ప్రారంభం





**రామచంద్రపురం(సిరి న్యూస్ 20) :** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని భారతి నగర్ డివిజన్‌లో విద్యుత్‌నగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. వృద్ధుల సమస్యలకు సమగ్ర పరిష్కారం చూపే వేదికగా ఈ కార్యాలయం పనిచేయనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, వృద్ధులు సమాజానికి మార్గదర్శకులు అని, వారి సంక్షేమం తమ ప్రాధాన్యతలలో ఒకటని స్పష్టం చేశారు. సీనియర్ సిటిజన్లకు ఆరోగ్య శిబిరాలు, పెన్షన్ సంబంధిత అవగాహన కార్యక్రమాలు, హక్కులపై చర్చా వేదికలు, సామాజిక కార్యక్రమాలు ఈ కార్యాలయం ద్వారా క్రమం తప్పకుండా నిర్వహించనున్నట్లు తెలిపారు. వృద్ధులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రత్యేక బృందం పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, భారతి నగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బాబ్జీ, సంగారెడ్డి జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వైకుంఠరావు, కార్యదర్శి రామారావు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి, జావిద్, జగన్మోహన్ చారి, యూసుఫ్, నర్సింహాచారి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, సీనియర్ సిటిజన్లు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యుత్‌నగర్‌లో ప్రారంభమైన ఈ కార్యాలయం వృద్ధుల సేవలో కీలక పాత్ర పోషించనుందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని నాయకులు తెలిపారు.

## వైస్ చైర్మన్ ను సన్మానించిన

# వెంకటాపురం గ్రామస్తులు



సదాశివపేట. ఫిబ్రవరి 20. (సిరిన్యూస్) సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు కు వెంకటాపూర్ గ్రామస్తులు శాలువా వేసి పుష్పగుచ్ఛంతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరు సమాజ సేవలో ముందు ఉంటాడని, కష్టాలలో ఉండేవారిని ఆదుకునే వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర్ సుభాష్ మహేష్ నాని భరత్ బన్నీ వెంకటాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి
# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగింపు



- **హుండీ, విరాళాల ద్వారా రూ.80.92 లక్షల ఆదాయం**

అమీన్‌పూర్, ఫిబ్రవరి 20, (సిరిన్యూస్) అమీన్‌పూర్ గ్రేటర్ పరిధిలో బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు భక్తుల అపార విశ్వాసం మధ్య అంగరంగ వైభవంగా ముగిశాయి. ఉత్సవాల అనంతరం ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, ఈవో శశిధర్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీ ద్వారా రూ.8,62,677 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. దర్శనం టికెట్లు, టెండర్లు, అన్నదాన కార్యక్రమానికి భక్తులు అందించిన విరాళాలు కలిపి మొత్తం రూ.80,92,132 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో శశిధర్ గుప్తా తెలిపారు. జాతర విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ దేవస్థానం చైర్మన్ సుధాకర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ శాఖ, తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా సేవలందించిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ), ఆలయ పరిసరాలను పరిశుభ్రంగ ఉంచిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసీ) అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. మహోత్సవాల నిర్వహణలో సమన్వయంతో సహకరించిన అమీన్‌పూర్ ఎమ్మార్వోతో పాటు వివిధ శాఖల అధికారులు, దాతలు, వాలంటీర్లు, మీడియా ప్రతినిధులు మరియు భక్తులకు ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, దేవాదాయశాఖ అధికారులు, మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కెజిబివి విద్యార్థులకు అస్వస్థత

- **25 మంది విద్యార్థులు ఆసుపత్రికి తరలింపు**
- **విద్యార్థుల ను పరామర్శించిన జిల్లా అధికారి విజయ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీరామ్**



పటాన్ చెరు, ఫిబ్రవరి 20, (సిరి న్యూస్) మెదక్ జిల్లా రేగోడ్ మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ కేజీబీవీ లో తీవ్ర కలకలం రేగింది. ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో. కలుషిత ఆహారం తిన్న 25 మంది విద్యార్థినులు, శుక్రవారం నాడు వాంతులు, విరేచనాలతో ఇబ్బందికి గురయ్యారు. ప్రతి రోజు పాఠశాలలో మెనూ ప్రకారం... ఉదయం విద్యార్థినులకు, సిబ్బందికి అల్పాహారం వడ్డించారు. టిఫిన్ తిన్న కొద్ది సేపటికే కొంత మంది విద్యార్థినులు కడుపు నొప్పితో విలవిలలాడారు. ఆ తర్వాత వరుసగా మరికొందరు వాంతులు చేసుకోవడం తో పాఠశాల ప్రాంగణంలో ఆందోళనకర వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న పాఠశాల సిబ్బంది వెంటనే అప్రమత్తమై బాధితులను స్థానిక రేగోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో వీరికి అత్యవసర చికిత్స అందుతోంది. వైద్యులు బాధితులకు సెలైన్లు ఎక్కించి మెరుగైన వైద్యం అందిస్తున్నామని. ప్రస్తుతానికి అందరి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా విద్యాధికారి విజయ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీ రామ్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను హుటాహుటిన సందర్శించి విద్యార్థులను పరామర్శించారు. అనంతరం జిల్లా విద్యాధికారి విజయ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అనంతారం గ్రామంలో అభివృద్ధి జోరు

- **విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం**
- **సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్**
- **అభివృద్ధి పనులకు శ్రీకారం**



గుమ్మడిదల ఫిబ్రవరి 20 ( సిరి న్యూస్) :గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలకు ప్రహరీ గోడ నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ పనుల కోసం ప్రభుత్వ నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరైనట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్ల నిర్మాణానికి గ్రామ పంచాయతీ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రామస్తుల సహకారంతో వార్డు సభ్యుల ప్రోత్సాహంతో గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి సురేష్, వార్డు సభ్యులు సాయి రెడ్డి, రాములు, మంగ, పావని, అశ్విని, నాయకులు చిమ్ముల నరేందర్ రెడ్డి, హుస్సేన్, టి రాజు, సత్యనారాయణ, యువ నాయకుడు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, మహేష్ యాదవ్, రమణ, సాయి గౌడ్, లక్ష్మణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశ
# కార్యక్రమంలో ప్రముఖులు



**ఝరాసంఘం మండలం{సిరిన్యూస్}** ఝరాసంఘం మండలంలోని కుడిసంఘం గ్రామంలో కాంగ్రేస్ ప్రభుత్వం పేదల ఇల్లు కల సాకారం చేసే దిశ గా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా కుడిసంఘం గ్రామానికి చెందిన అంజిరెడ్డి గారి గృహప్రవేశ కార్యక్రమంలో ఝరాసంఘం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు హనుమంత్ రావు పాటిల్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు సొంత ఇల్లు కట్టుకోవాలనే కలలను నిజం చేస్తూ అర్హులైన ప్రతిఒకరికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లును మంజూరు చేస్తున్న రాష్ట్రా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్న సీఎం గారు రాష్ట్రా న్ని అభివృద్ధి పథం లో నడపాలని, దానికి ప్రతిఒక్క కార్యకర్త కూడ సైనికుడి లాగా పనిచేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు ఉదయశంకర్ పాటిల్, మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు రాఘువేంద్ర, కుప్పానగర్ సర్పంచ్ రాజకుమార్ స్వామి,కొల్లూర్ సర్పంచ్ శివరాజ్,భోజ్యానాయక్ తండా సర్పంచ్ సుభాష్,శ్రీకాంత్ రెడ్డి, సంగమేశ్వర్, సిద్దుపాటిల్, సంగారెడ్డి, కృష్ణ, లక్ష్మారెడ్డి, నావజ్ రెడ్డి, చంద్రప్ప మరియు కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు..

## వీరాంజనేయ స్వామి ఆలయానికి
# ప్రధాన ప్రవేశ ద్వారం ఏర్పాటు



**సదాశివపేట. ఫిబ్రవరి 20. (సిరిన్యూస్)** హనుమాన్ నగర్ లోని వీరాంజనేయ స్వామి ఆలయానికి ప్రవేశ ద్వారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ ప్రవేశ ద్వారానికి అర్చకులచే వేద మంత్రాలతో, పూజల నిర్వహించి ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన సదాశివపేట వైస్ చైర్మన్ రేణుక చిరు



**సదాశివపేట. ఫిబ్రవరి 20. (సిరి న్యూస్)** శుక్రవారం నాడు సంగారెడ్డి లోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి సమక్షంలో సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు కలెక్టర్ ప్రవీణాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరుకు శుభాకాంక్షలు తెలిపారు.

# లక్ష్య సాధన కోసం క్రమశిక్షణతో చదవాలి




- నిర్మాణ్ ఫౌండేషన్ అధ్యక్షులు ఆలే వెంకట నారాయణ
- విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం

**గుమ్మడిదల, ఫిబ్రవరి 20 ( సిరి న్యూస్)** : పురపాలక సంఘం గుమ్మడిదలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మాణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు సుమారు 350 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి అధ్యక్షతన జరిగిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్మాణ్ ఫౌండేషన్ అధ్యక్షులు ఆలే వెంకట నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో చదవాలని సూచించారు. పరీక్షలను ధైర్యంగా, సమయపాలనతో రాయాలని, విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది అని తెలిపారు. అనంతరం పదో తరగతి చదువుతున్న 75 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రామచంద్రారెడ్డి, నిర్మాణ్ ఫౌండేషన్ గుమ్మడిదల యాక్టివిటీ కోఆర్డినేటర్ శేఖర్, స్వచ్ఛంద సేవకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- విద్యార్థులు హాజరు ఉండాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**కొల్చారం ఫిబ్రవరి 20 (సిరి న్యూస్)**పదవ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు. కోల్చారం మండలం పోతాంశెట్టిపల్లి గ్రామంలోనీ జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టులను ఏ విధంగా చదవాలి ,మంచి మార్కులు ఎలా స్కోర్ చేయాలో మెళకువలు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రత్యేక తరగతులకు 100 శాతం హాజరు ఉండాలన్నారు. విద్యార్థులు బట్టి పద్ధతికి స్వస్తి ప లికి, విష య సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల న్నారు. తూచా త ప ్పకుండా ప్రత్యేక తరగతులకు హాజరు కావాల న్నారు. విద్యార్థులు టీవీ,ఫోను ,సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలన్నారు. ఇష్టం తో చదివి ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి అండగా ఉంటా



**రాయికోడ్, ఫిబ్రవరి 20(సిరిన్యూస్)**: తమ గ్రామ ఆడబిడ్డ వివాహానికి అండగా ఉంటానని రాయికోడ్ మండలం సింగీతం గ్రామ సర్పంచ్ శ్రావణి నిరంజన్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సింగీతం ఆడబిడ్డ పెల్లి కి సర్పంచ్ కనుకగా ఆడపడుచులకు వివాహానికి రూపాయలు 5116 అందజేస్తన్నారు. ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం నూతన కార్యక్రమంన్ని ప్రారంభించారు. అందులో భాగంగా గ్రామానికి చెందిన పెద్దగొల్ల అనుషమ్మ-బాబు గారి కుమార్తె శ్రీలత వివాహ మహోత్సవానికి హాజరై మొదటి కానుకగా రూపాయలు 5,116/-నగదును వారికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రావణి నిరంజన్ మాట్లాడుతూ తమ గ్రామ ఆడ బిడ్డలు ఆనందంగా ఉండాలని, వారి తల్లిదండ్రులకు వివాహ సమయంలో మా వంతు చిన్న సహాయం అందించాలని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. నూతన వధూవరులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పసర్పంచ్.మ హేష్,శామయ్య,శివయ్య,అంజయ్య శ్రీశైలం, భరత్,.నిరంజన్ హరికృష్ణ, సుధాకర్ మనోజ్, శ్రీకాంత్, శ్రీశైలం,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు .

## అమీన్ పూర్ లో భక్తి శ్రద్ధలతో సమ్మక్క సారలమ్మకి ఒడిబియ్యం సమర్పణ



**అమీన్ పూర్, ఫిబ్రవరి 20, (సిరిన్యూస్)** అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలో మినీ మేడారం గ ప్రసిద్ధి గాంచిన సమ్మక్క-సారలమ్మ దేవాలయంలో అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పణ కార్యక్రమం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగ నిర్వహించారు. ఆలయ చైర్మన్ నీలం బిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మేడారం జాతర అనంతరం ప్రతి సంవత్సరం నిర్వహించే ఆనవాయితీ ప్రకారం ముందుగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ఒడిబియ్యం సమర్పణ కార్యక్రమం నిర్వహించగా, భక్తులు విశేషంగా హాజరై అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా చైర్మన్ నీలం బిక్షపతి కుటుంబ సమేతంగా పాల్గొని వడిబియ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి ప్రసాదం పంపిణీ చేశారు. మేడారం జాతర తర్వాత ప్రతి ఏడాది ఇదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఒడిబియ్యం సమర్పణతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చైర్మన్ తెలిపారు. కార్యక్రమం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## సీఎం కప్ కబడ్డీ పోటీలకు సంగారెడ్డి జిల్లా బాయ్స్ జట్టు హెడ్ కోచ్ గ కె. పాండు ఎంపిక

**అమీన్ పూర్, ఫిబ్రవరి 20, (సిరిన్యూస్)** తెలంగాణ రాష్ట్ర స్థాయి 'సీఎం కప్' కబడ్డీ పోటీలకు సంగారెడ్డి జిల్లా బాయ్స్ జట్టు హెడ్ కోచ్‌గ అమీన్‌పూర్ ప్రాంతానికి చెందిన కె. పాండు ఎంపికయ్యారు. ఈ నెల 20, 21, 22 తేదీల్లో నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండల కేంద్రంలో ఈ మెగ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల జట్లు ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచనున్నాయి. సంగారెడ్డి జిల్లా బాయ్స్ జట్టుకు హెడ్ కోచ్‌గా ఎంపికైన కె.పాండును జిల్లా ఎస్‌జీఎఫ్ అధ్యక్షుడు సుభాష్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. అమీన్‌పూర్ ప్రాంతానికి చెందిన క్రీడాకారుడు జిల్లా జట్టుకు కోచ్‌గా ఎంపిక కావడం పట్ల స్థానిక నాయకులు, క్రీడాభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన కె.పాండు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా ఎస్‌జీఎఫ్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా జట్టును పటిష్టంగా తీర్చిదిద్దామని, ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకువస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.